# చివరి రోజు.. ప్రచారంలో బీఆర్ఎస్ జోరు..


ఉప్పల్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి


చిలుకానగర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు


పీర్జాదిగూడలో ఇంటింటి ప్రచారంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్:** బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ప్రచారంలో హోరెత్తించారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఇంటింటికీ తిరుగుతూ స్థానిక నేతలు, బస్తీవాసులను పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. అక్కడక్కడా అవ్వా తాతలను కలుస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఉప్పల్ డివిజన్‌లో రాగిడికి మద్దతుగా చిలుకానగర్ వాసులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

**రాగిడిని 2 లక్షల మెజార్టీతో గెలిపిస్తాం**

**మేడిపల్లి:** మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడలో ఎన్నికల ప్రచారంలో 24వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎంపల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు బండారి రవీందర్ పాల్గొని 2 లక్షల ఓట్ల మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. డివిజన్ నాయకులు గుర్రం మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సిద్దుల శ్రీనివాస్, బత్తిని సతీష్ గౌడ్, కృష్ణారెడ్డి, సంగారెడ్డి, మానస, ఇందిర, నాయకులు కాలనీలవాసులు పాల్గొన్నారు.

**రాగిడిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం..**

**మేడిపల్లి:** బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ బైక్‌ర్యాలీ, పాదయాత్రలో పాల్గొన్నారు. కార్పొరేటర్లు ఎంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మనోరంజన్‌రెడ్డి, వెంటేష్‌గౌడ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి**

**కాప్రా:** లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్‌దే అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు కాసం మహిపాల్‌రెడ్డితో పాటు రహీం, మురళి పంతులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే..**

**మల్లాపూర్:** కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు వేస్తే చెత్త బుట్టలో వేసినట్లేనని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మల్లాపూర్, నెహ్రూనగర్, అశోక్‌నగర్, మర్రిగూడ కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

**గౌతంనగర్‌లో బీఆర్ఎస్ ప్రచారం**

**గౌతంనగర్:** డివిజన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ ఇంటింటికి ప్రచారం చేశారు.


ఏఎస్‌రావునగర్‌లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మల్లాపూర్‌లో టీ అమ్ముతూ ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


గౌతంనగర్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు


రామంతాపూర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి


మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నేత పెరిక శ్రీధర్



# ఈటల గెలిస్తే కేంద్ర నిధులతో అభివృద్ధి


మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు


బోడుప్పల్ 14వ డివిజన్‌లో ర్యాలీలో బీజేపీ నేతలు


యాదవబస్తీలో కార్పొరేటర్ శ్రవణ్

**మల్లాపూర్:** సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వ్యక్తి ఈటల రాజేందర్‌ను ఎంపీ ఎన్నికల్లో గెలిపిస్తే కేంద్రం నిధులతో పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తారని మల్లాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్‌లో ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**ఈటల రాజేందర్‌ను గెలిపిద్దాం..**

**బోడుప్పల్:** మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలిపిద్దామని బోడుప్పల్ బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ అన్నారు. బోడుప్పల్ 14వ డివిజన్‌లో శనివారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. మేడ్చల్ రూరల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్, నాయకులు పురుషోత్తం, నుక్కల సాయినరేందర్, బ్రహ్మం, శరత్, దత్తేత్రయ శాస్త్రి, చంద్రశేఖర్, నవీన్, నర్సింగ్‌యాదవ్ పాల్గొన్నారు.

**మరోమారు మోదీ ప్రభుత్వం**

**మల్కాజిగిరి:** పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి బీజేపీని గెలిపించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, జిల్లా కోశాధికారి బాలచందర్‌గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కేంద్రంలో మరోమారు మోదీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఓటర్లు కూడా బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో మురళిగౌడ్, నందుయాదవ్, శరత్‌యాదవ్, సునీత పాల్గొన్నారు.

**ఈటల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం**

**రామంతాపూర్:** వెంకట్‌రెడ్డినగర్, రామ్‌రెడ్డినగర్, వాసవినగర్ తదితర ప్రాంతాల్లో శనివారం బీజేపీ సీనియర్ నేత సత్యసాయి విద్యా సంస్థల అధినేత గడ్డం సాయి కిరణ్, కార్యకర్తలు, నేతలతో కలిసి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.


న్యూశ్రీనగర్ కాలనీలో బాలచందర్‌గౌడ్


చర్లపల్లిలో బేతి సుభాష్‌రెడ్డి ప్రచారం..

## స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారు



**అల్వాల్:** అల్వాల్ పాకాల కుంటలోని తన స్థలంను కొందరు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని అధికారులు న్యాయం చేయాలని బాధితులు కోరారు. అల్వాల్‌లోని స్థలం వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులు వీఎస్.జ్ఞానేశ్వర్‌రావు మాట్లాడుతూ తమ వ్యవసాయ భూమిని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. న్యాయస్థానం తమకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. రక్షణ కల్పించాల్సిందిగా అధికారులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఎన్నికల కారణంగా ఆలస్యమైనా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. రాత్రి మట్టితో చదును చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.



# సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషిచేద్దాం


ఆకృతి టౌన్‌షిప్‌లో ప్రచారం చేస్తున్న మనీషారెడ్డి


చెంగిచర్లలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు


ఉప్పల్ స్వరూప్‌నగర్‌లో పరమేశ్వరరెడ్డి ప్రచారం

**బోడుప్పల్:** కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. బోడుప్పల్ ఆకృతి టౌన్‌షిప్‌లో శనివారం సునీతా మహేందర్‌రెడ్డి కుమార్తె మనీషారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పులకండ్ల హేమలతా జంగారెడ్డి, తోటకూర అజయ్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్ నాయక్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు సమతాయాదవ్, సీనియర్ నాయకులు బొమ్మక్ రమేష్, హరినాథ్‌రెడ్డి, రాపోలు శంకరయ్య పాల్గొన్నారు.

**చెంగిచర్లలో ఇంటింటి ప్రచారం**

కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం చెంగిచర్ల కాంగ్రెస్ నేతలు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు కుర్రి శివశంకర్ పాల్గొన్నారు.

**ఉప్పల్ కాంగ్రెస్ ప్రచారం**

**ఉప్పల్:** కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా ఉప్పల్ నియోజవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి శనివారం ఉప్పల్‌లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. మల్లికార్జున నగర్, శేషసాయినగర్, స్వరూప్‌నగర్, పద్మావతి కాలనీ, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.

**కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

**మల్కాజిగిరి:** మల్కాజిగిరి చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకుడు సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు.

**కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం**

**మల్లాపూర్:** పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నాచారంలో ప్రచారం నిర్వహించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు బందారం శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమం నా లక్ష్యం

**- మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్**


ఎల్‌బీనగర్ ర్యాలీ నిర్వహిస్తున్న వైష్ణవీ ప్రసాద్

**నాగోలు:** అభివృద్ధి, సంక్షేమం తన లక్ష్యమని, తనను ఎంపీగా గెలిపిస్తే మల్కాజిగిరి ప్రాంత ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతానని మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తపేట, మోహన్‌నగర్, నాగోలు, అల్కాపురి, రాజీవ్‌గాంధీనగర్, ఆర్టీసీ కాలనీ, రాక్‌టౌన్, సాయినగర్ కాలనీ, వనస్థలిపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ, ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో ఈ ప్రాంత సమస్యలపై ప్రశ్నించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## బాబానగర్ దర్గాలో ప్రార్థనలు

**మల్లాపూర్:** నాచారం బాబానగర్ దర్గాలో ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి హాజరై ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షుడు బందారం శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

